సాక్షి
అనకాపల్లి
సోమవారం । 13 । మార్చి । 2023



ఓవరాల్ చాంపియన్ అనకాపల్లి

అమలాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనకాపల్లి ఓవరాల్‌చాంపియన్ షిప్ సాధించింది. 8లో



ఇంకా కాలుతున్న అకేషియా

రాంబిల్లి: అప్పన్నపాలెం వద్ద కొండప్రాంతంలో చెలరేగిన మంటలు ఆదివారమూ అదుపులోకి రాలేదు. అకేషియా వనం కాలుతూనే ఉంది.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



కొత్తకోటలో నూకాంబిక అమ్మవారి ఆలయ 9వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆదివారం భారీ ఎత్తున ఘటాలు, సారె ఊరేగింపు నిర్వహించారు. 8లో

న్యూస్‌రీల్

విజయీభవ...

● విద్యార్థులకు కన్నవారి దీవెనలు

దేవరాపల్లి: తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో ఇంటర్మీడియెట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను వారి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు విజయీభవ అంటూ ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులంలో ప్రిన్సిపాల్ సీహెచ్.రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో కన్నవారి దీవెనలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేదపడింతుల మంత్రోచ్చారణల నడుమ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులంతా తల్లిదండ్రులకు పాద పూజ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దీవించారు.

నూకాంబిక వెండి ఆభరణాలు ఊరేగింపు



అమ్మవారి వెండి పాదాలు

మాడుగుల రూరల్: కె.జె.పురంలో నూకాంబిక అమ్మవారి మాలధారణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గురుమాత శీలం దేముళ్లు పర్యవేక్షణలో 15 మంది భక్తులు మాలధారణ చేశారు. కొత్త అమావాస్య వరకు వీరు దీక్షలో ఉంటారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తుల సహకారంతో తయారు చేయించిన వెండి ఆభరణాలు కిరీటం, వడ్డాణం, పాదాలను ఊరేగించారు. అనంతరం అమ్మవారికి అలంకరించారు.

నేడు ఏయూ, అనుబంధ కళాశాలలకు సెలవు



ఏయూక్యాంపస్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిశోర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఏయూ క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల్లో పెద్ద సంఖ్యలో పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. వీరంతా తమ స్వస్థలాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఎమ్మెల్సీ ఎన్నికల సమరం నేడే

● ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం
● సాయంత్రం 4 గంటల్లోపు పోలింగ్ స్టేషన్‌లోకి వచ్చిన వారికే ఓటు వేసేందుకు అనుమతి
● ఉమ్మడి విశాఖ జిల్లాలో 1,59,936 మంది ఓటర్లు
● అప్పర్ సీలేరు కేంద్రంలో 56 మంది మాత్రమే..
● భీమిలి బూత్‌లో అత్యధికంగా 1,399 మంది



విశాఖ స్వర్ణభారతి స్టేడియంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం సామగ్రిని తరలిస్తున్న సిబ్బంది

సాక్షి, విశాఖపట్నం: పట్టభద్రుల ఎన్నికల సమరం సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. 37 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని గ్రాడ్యుయేట్లు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేయనున్నారు. ప్రాధాన్య క్రమంలో బ్యాలెట్‌పై జరిగే పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లను యంత్రాంగం పూర్తి చేసింది. ప్రత్యేకంగా రూట్‌ల వారీగా సిద్ధం చేసిన బస్సుల్లో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందితో సామగ్రిని తరలించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లోకి తీసుకొచ్చారు. సాయంత్రం 4 గంటల వరకు డ్రైడే అమల్లో ఉంటుంది.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 4 గంటల్లోపు పోలింగ్ స్టేషన్‌లోకి వచ్చిన వారికి మాత్రమే ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. 4 గంటల తర్వాత వరసలో ఉన్న వారిని వీడియో తీసి టోకెన్లు అందిస్తారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గానికి సంబంధించి 37 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ మద్దతు అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్, బీజేపీ నుంచి మాధవ్, టీడీపీ నుంచి చిరంజీవి రావు, పీడీఎఫ్ తరఫున రమాప్రభ బరిలో ఉన్నారు. వీరితో పాటు స్వతంత్ర అభ్యర్థులు పోటీపడుతున్నారు. వీరందరి భవితవ్యం ప్రాధాన్య క్రమంలో నేడు ఓటర్లు తేల్చనున్నారు. తమ ఓటు హక్కుతో పెద్దల సభకు ఎవర్ని పంపించాలనేది నిర్ణయించనున్నారు. ఈ ఎన్నికల్లో తమ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌దే విజయమని వైఎస్సార్ సీపీ దీమాగా ఉంది. ఓటమి తప్పదని తెలిసి వైఎస్సార్ సీపీ విజయావకాశాలు దెబ్బతీసేందుకు టీడీపీ, పీడీఎఫ్ అడ్డదారులను తొక్కుతూ.. కలిసి కుయుక్తులు పన్నుతున్నాయి. మరోవైపు తమకు జనసేన మద్దతు ఉంటుందని భావించిన బీజేపీ.. ఆ ఛాయలేవీ కనిపించకపోవడంతో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. ఇలా ఎవరికివారు గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు.



అనకాపల్లిలోని పెదహైస్కూల్ నుంచి ఎన్నికల సామగ్రితో బయల్దేరుతున్న ఉద్యోగులు

ఉమ్మడి విశాఖలో 176 కేంద్రాల్లో పోలింగ్

విశాఖపట్నం జిల్లాలో 112 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అనకాపల్లిలో 49, అల్లూరి జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 2,89,214 ఓటర్లుండగా.. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11,525, విశాఖపట్నం జిల్లాలో 1,05,697, అనకాపల్లి జిల్లాలో 42,714 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే దాదాపు 98 శాతం మందికి ఎన్నికల సంఘం తరఫున ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. మూడు జిల్లాల పరిధిలో మొత్తం 1,59,936 మంది ఓటర్లున్నారు. విశాఖలో 358, అనకాపల్లిలో 160, అల్లూరి జిల్లాలో 18 బ్యాలెట్ బాక్సులు చొప్పున మొత్తం 536 బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తున్నారు. విశాఖ జిల్లాలో 1,09,400 బ్యాలెట్ పేపర్లు, అనకాపల్లిలో 44,200, అల్లూరిలో 12 వేలు చొప్పున మొత్తం ఉమ్మడి విశాఖలో 1,65,600 బ్యాలెట్ పేపర్లను ఆయా పోలింగ్ స్టేషన్లకు పంపించారు.

1055 మందితో ఎన్నికల విధులు

ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 1,055 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు. విశాఖపట్నం జిల్లాలో 657 మంది, అనకాపల్లి పరిధిలో 304, అల్లూరి జిల్లాలో 94 మంది ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమ సామగ్రితో ఆయా పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నుంచి బస్సుల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచే బయలుదేరారు. అలాగే విశాఖ జిల్లాలో 112, అనకాపల్లిలో 49, అల్లూరి జిల్లాలో 15 వెబ్ కాస్టింగ్ వెబ్ కెమెరాలు ఏర్పాటు చేశారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న విశాఖ కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున



బందోబస్తుకు సిద్ధమైన పోలీసులు

పటిష్టమైన భద్రత ఏర్పాట్లు

ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. విశాఖ జిల్లా పరిధిలో 1,142, అనకాపల్లి జిల్లాలో 691, అల్లూరి జిల్లాలో 230 మంది పోలీసులను ఎన్నికల విధులను అప్పగించారు. అల్లూరి జిల్లా పరిధిలో 15 సున్నితమైన పోలింగ్ స్టేషన్లుగా గుర్తించి.. ఈ ప్రాంతాల్లో అదనంగా 4 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, ఏపీఎస్పీ బృందాలు, 10 పార్టీల నడుమ భద్రత ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారి డా.మల్లికార్జున ఆధ్వర్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో పోలింగ్ నిర్వహణ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. విశాఖ జిల్లా పరిధిలో నగర పోలీస్ కమిషనర్, అనకాపల్లి, అల్లూరి జిల్లాల పరిధిలో ఆయా ఎస్పీలు బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలో పోలింగ్ వివరాలు

బరిలో అభ్యర్థులు	:	37 మంది
పోలింగ్ సమయం	:	ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు
పోలింగ్ బూత్‌లు	:	176
ఓటర్లు	:	1,59,936
బ్యాలెట్ బాక్సులు	:	536
బ్యాలెట్ పేపర్లు	:	1,65,600
ఎన్నికల సిబ్బంది	:	1055
భద్రతా సిబ్బంది	:	2063 మంది

144వ సెక్షన్ అమలు

ఎస్పీ గౌతమి సాలి



ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలపై జిల్లాలో గల పోలీసు అధికారులతో సమీక్షించినట్టు ఎస్పీ గౌతమి సాలి చెప్పారు. బందోబస్తుకు సంబంధించి పలు సూచనలు చేసినట్టు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 691 పోలీస్‌సిబ్బందితో పోలింగ్ స్టేషన్ల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 10 రూట్ మొబైల్స్ టీంలు, 24 క్విక్ రెస్పాన్స్ టీంలు, 12 స్ట్రైకింగ్ ఫోర్స్ టీంలు, 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంలు, 2 రిజర్వ్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉన్నాయని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పోలింగ్ స్టేషన్లకు 100 మీటర్ల దూరం వరకూ 144వ సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఏజెంట్లు, ఓటర్లు ఓటింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు తీసుకొని రాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్పీ తెలిపారు.

సీలేరు పోలింగ్‌స్టేషన్‌లో అత్యల్పంగా...

పోలింగ్ స్టేషన్లను ఓటర్లకు అనువుగా ఏర్పాటు చేశారు. దీని ప్రకారం ఒక్కో జిల్లాలో అత్యధిక ఓటర్లు, అత్యల్ప ఓటర్లున్న పోలింగ్ బూత్‌లను గుర్తించారు. అల్లూరి జిల్లా పరిధి అప్పర్ సీలేరు ప్రాంతంలోని జెడ్పీ హైస్కూల్ బ్లాక్ నం.1లో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌లో అత్యల్పంగా 56 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. పెదబయలులోని జెడ్పీ హైస్కూల్ 7వ తరగతి రూమ్‌లోని బూత్‌లో 1,191 మంది అత్యధికంగా ఓటర్లున్నారు. విశాఖపట్నం జిల్లా పరిధిలో రైల్వే న్యూ కాలనీలోని కేఎస్ఎం బాలికల హైస్కూల్ న్యూ బిల్డింగ్‌లోని పోలింగ్‌బూత్‌లో అత్యల్పంగా 211 మంది, భీమిలిలోని మూడో వార్డులోని జీవీఎంసీ ఎంఎఫ్‌సీ యూపీ స్కూల్‌లో 1,399 మంది అత్యధికంగా ఓటర్లు ఉన్నారు. అనకాపల్లి జిల్లాలోని ఉక్కునగరం జ్యోతి బాలవిహార్‌-3లో అత్యల్పంగా 85 మంది, అనకాపల్లి మెయిన్ రోడ్డులోని జీవీఎంసీ హైస్కూల్ రూమ్ నం.9లో 1,357 మంది అత్యధికంగా ఓటర్లున్నారు.

సజావుగా పోలింగ్ జరిగేలా చర్యలు

సాక్షి, అనకాపల్లి: ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా జరిగేలా పోలింగ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అనకాపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆదేశించారు. జోనల్ అధికారులు.. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ వారి జోన్లలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పోలింగ్ సిబ్బంది టీమ్‌లు సకాలంలో పోలింగ్ బూత్‌కు చేరేలా పీవోలు,ఏపీవోలు,ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లును సమన్వయపర్చాలన్నారు. రిటర్నింగ్ అధికారికి పోలింగ్ పర్సంటేజీను టైమ్ టు టైమ్ తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ జరిగే సమయంలో పోలీసు అధికారులు బూత్‌లలోకి వెళ్లకూడదని సూచించారు. అవసరమైతే పోలింగ్ అధికారి సూచనల మేరకు మాత్రమే పోలీస్ అధికారులు పోలింగ్ బూత్‌లో స్పందించాలని స్పష్టం చేశారు.

ఆదివారం అనకాపల్లి ఏఎంఏఎల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పోలింగ్ అధికారి డైరీలో సూచించిన విధంగా ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ ప్రశాంతంగా పారదర్శకంగా పోలింగ్ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ అధికారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆర్డీవోలు, తహసీల్దార్లు ఏర్పాటు చేశారని చెప్పారు. సామగ్రి తీసుకున్నప్పటి నుంచి పోలింగ్ పూర్తిచేసి తిరిగి అప్పగించేంతవరకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. చిన్న పొరపాటు కూడా జరగకుండా పోలింగ్ ప్రక్రియ వెబ్ కాస్ట్ జరుగుతుందని,నిబంధనలను అనుసరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎవరూ బూత్ లోకి వెళ్లకూడదనే నిబంధన తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలోని 49 పోలింగ్ కేంద్రాలకు పది రూట్లలో 10 బస్సులను వేశామని, రూట్ ఆఫీసర్, సిబ్బందితో బస్సులు బయలుదేరుతాయని పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే తిరిగి అదే బస్సులో రావాలని చెప్పారు.



ఏఎంఏఎల్ ఇంగ్లిష్‌మీడియం హైస్కూల్‌లో సామగ్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

మహానేత ఆశయ సాధనకే

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం



కలిగొట్లలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి

● ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావోత్సవాలు
● కలిగొట్లలో జెండా ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
● అనకాపల్లిలో కేక్‌కట్ చేసిన మంత్రి అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి

దేవరాపల్లి: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా పురుడు పోసుకున్న వైఎస్సార్‌సీపీ దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. దేవరాపల్లి మండలం కలిగొట్లలో ఆదివారం జరిగిన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. జై వైఎస్సార్‌సీపీ, జై జగన్ అన్న నినాదాలు హోరెత్తాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో సవాళ్లను, కుట్రలను అధిగమించి 2019లో సంపూర్ణ ప్రజా బలంతో దేశంలోనే చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుందన్నారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా విప్లవాత్మక నిర్ణయాలతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను దాదాపుగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని చెప్పారు. సచివాలయ వ్యవస్థతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, తెలుకల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొమ్మనాపల్లి, మండల సచివాలయాల కన్వీనర్ కె.వి.రమణ, ప్రసాద్ సర్పంచ్‌లు గొర్రుపోటు సుధారాణి, నాగిరెడ్డి శతారినాయుడు, రెడ్డి సూర్యనారాయణ, ఎంపీటీసీ రుత్తల లక్ష్మి, పోతుల వెంకటరావు, రుత్తల రాంబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు దాసరి గోపి, బండారు ప్రసాదరావు, చింతు రాము తదితర్లు పాల్గొన్నారు.

జగన్ నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉంది..

అనకాపల్లిటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు తామంతా గర్వపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకలను మంత్రి అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి సత్యవతి ప్రారంభించారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి, దివంగత సీఎం రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలమైన నాయకుడని, ఆయన వద్ద కార్యకర్తలుగా పనిచేయడం తమకు ఎంతోఆనందంగా ఉందన్నారు.తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయ సాధన కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో అవమానాలు తట్టుకుంటూ, కుట్రలు ఛేదిస్తూ ముందు సాగారని, ప్రజలను మెప్పించి ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు.

కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారికి జగన్‌మోహన్‌రెడ్డి ఒక నిఘంటవు అని అభివర్ణించారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 స్థానాలు కైవశం చేసుకోవడం ఖాయమన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ మనోధైర్యంతో నిలబడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి కేక్‌కట్‌చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పెతకంశెట్టి జోసెఫ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, పట్టణ యువజనవిభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎ.వి.రత్నకుమారి, పట్టణ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు, పార్టీ సీనియర్‌నాయకులు పీలా రాంబాబు, గైపూర్ రాజు, కుండల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాగరంలో సీ–వీడ్ సాగు

● ఇందుకు విశాఖ తీరం అనుకూలం
● మత్స్యకార, డ్వాక్రా మహిళలకు అవకాశం
● విశాఖ, అనకాపల్లి జిల్లాలకు 2,700 యూనిట్లు మంజూరు
● సీవీడ్‌లో అత్యధిక ఔషధ గుణాలు
● రాష్ట్రంలో తొలిసారిగా దీని సాగుకు మత్స్యశాఖ సన్నాహాలు



సముద్రంలో సీ-వీడ్ సాగుకు సిద్ధం చేస్తున్న దృశ్యం (ఇన్‌సెట్) ఎండిన తర్వాత సీ-వీడ్

సాక్షి, విశాఖపట్నం: ఎన్నో పోషక విలువలు, మరెన్నో ఔషధ గుణాలు కలిగిన సీ-వీడ్ (మొక్కలాంటి ఒక రకం సముద్రపు నాచు) సాగుపై ఆసక్తి పెరుగుతోంది. ఇందుకు విశాఖ సాగర తీరం ఎంతో అనుకూలంగా ఉంది. మారుతున్న జీవనశైలి, ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న నేపథ్యంలో సీ-వీడ్, దీని ఆధారిత ఆహార ఉత్పత్తులపై ప్రజలకు మక్కువ అధికమవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ)లు ఈ సీ-వీడ్ సాగును ప్రోత్సహిస్తున్నాయి. సీ-వీడ్‌తో విభిన్న ఆహార ఉత్పత్తుల తయారీపై ఆసక్తిని, వినియోగాన్ని పెంచడంపై దృష్టి సారిస్తున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఇప్పటికే సీ-వీడ్‌తో సూప్‌లు, నూడుల్స్, పాస్తాల్లో పొడి, రోల్ రూపంలో తినడానికి వీలుగా తయారు చేస్తున్నారు. ఇంకా బిస్కెట్లు, కుకీస్, న్యూట్రియెంట్ బార్స్, బ్రెడ్లు, సాచెట్లు వంటివి తయారీకి సన్నాహాలు జరుగుతున్నాయి. సీ-వీడ్‌తో తినే పదార్థాలు, సూప్, సాచెట్లు వంటివి తయారుకు అవసరమైన సాంకేతికతను విశాఖలోని ఐకార్-సీఐఎఫ్‌టీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

ఉమ్మడి విశాఖలో అనుకూల ప్రాంతాలు

ఆంధ్రప్రదేశ్‌లో 49 ప్రాంతాల్లో తీరానికి ఆనుకుని సముద్రంలో 1,215 హెక్టార్లు సీ-వీడ్ పెంపకానికి అనువైన ప్రాంతం ఉన్నట్టు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ) శాస్త్రవేత్తలు గుర్తించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఆర్కే బీచ్ వద్ద 40 హెక్టార్లు, వుడా పార్క్ 10, తెన్నేటి పార్క్ 50, తొట్లకొండ 25, భీమిలి 25, తిమ్మాపురం 50, మంగమారిపేట 50, ఎండాడ 25, ముత్యాలమ్మపాలెం 25, పూడిమడక 50, బంగారమ్మపాలెం 25, రాంబిల్లి ప్రాంతంలో 25 వెరసి 400 హెక్టార్లు అనుకూలంగా ఉందని తేల్చారు.

మంగమారిపేటలో పైలట్ ప్రాజెక్టు

సీ-వీడ్ సముద్రంలో సహజ సిద్ధంగానే పెరుగుతుంది. ఇప్పుడు దీనిని కృత్రిమంగానూ పెంచేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద భీమిలి మండలం మంగమారిపేటను సీ-వీడ్ సాగు కోసం ఎంపిక చేశారు. సీఎంఎఫ్ఆర్ఐ నేతృత్వంలో అక్కడ రాఫ్ట్ మోడల్‌లో కప్పాఫైకస్ అనే రకం సీ-వీడ్‌ను సాగు చేయనున్నారు.

సముద్రతీరానికి 250–300 మీటర్ల దూరంలో కెరటాల ఉధృతి తక్కువగా ఉన్న ప్రాంతంలో సీ-వీడ్ సాగుకు అనువుగా ఉంటుంది. అక్కడ వెదురుకర్రలతో మంచాల మాదిరిగా సముద్రంపై తేలియాడేలా రాఫ్టలను నిర్మిస్తారు. అవి కెరటాలకు కొట్టుకుపోకుండా దిగువన సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేసి వాటిని గొలుసులతో కడ్తారు.


2,700 యూనిట్ల మంజూరు

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు 2,700 సీ-వీడ్ యూనిట్లు మంజూరయ్యాయి. ఒక్కొక్కరికి కనీసం 10యూనిట్లు కేటాయించవచ్చు. ఒక్కో యూనిట్ విలువ రూ.1,500 ఉంటుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఒకసారి వేసిన సీ-వీడ్ 40-45 రోజుల్లో కోతకు వస్తుంది. పది కిలోల సీ-వీడ్ విత్తనం వేస్తే వంద కిలోల దిగుబడినిస్తుంది. అనంతరం దానిని పది రోజుల పాటు ఎండబెట్టాల్సి ఉంటుంది. పది కిలోల పచ్చి సీ-వీడ్ ఎండాక మూడు కిలోలకు తగ్గుతుంది. ప్రస్తుత మార్కెట్లో కిలో సీ-వీడ్ ధర రూ.వెయ్యి వరకు ఉంది. వర్షాకాలం 2-3 నెలలు మినహా మిగతా కాలం సీ-వీడ్ సాగుకు అనుకూలమే.

సీ–వీడ్‌తో ప్రయోజనాలివీ..


సీ-వీడ్‌లో తినడానికి వీలయ్యే 221 రకాల జాతులున్నాయి. వీటిలో సోడియం, కాల్షియం, క్లోరిన్, మెగ్నీషియంలతో పాటు ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్లు, ఫోలిక్ యాసిడ్లు, తక్కువ కొవ్వు, కేలరీలు ఉంటాయి. సీ-వీడ్‌తో తయారైన ఆహార పదార్థాలను తినడం వల్ల క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, హెచ్ఐవీ, కోవిడ్ వంటివి నియంత్రణలోకి వస్తాయని సీఐఎఫ్‌టీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

నెల రోజుల్లో సాగుకు శ్రీకారం



సీ-వీడ్ సాగుపై ఆసక్తి ఉన్న వారికి అవగాహన కల్పిస్తున్నాం. దీని సాగు విధానం, వచ్చే ఆదాయం, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, సీఎంఎఫ్ఆర్ఐ, సీఐఎఫ్‌టీల సాంకేతిక సహకారాన్ని వివరిస్తున్నాం. మంగమారిపేట తీరంలో మరో నెల రోజుల్లో సీ-వీడ్ సాగుకు శ్రీకారం చుడతాం. మలిదశలో భీమిలి తీరంలో దీని సాగు చేపట్టాలని యోచిస్తున్నాం. – పి.కృష్ణ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, పీఎంఎంఎస్‌వై

సీ-వీడ్ పెంపకం లాభదాయకం



సముద్రంలో సీ–వీడ్ పెంపకం లాభదాయకంగా ఉంటుంది. వీటి పెంపకానికి ప్రభుత్వం రాయితీ కూడా ఇస్తుంది. మత్స్యకారులతో పాటు ఇతర వర్గాలు కూడా ఈ యూనిట్ల మంజూరుకు అర్హులే. ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలి.
–జి.విజయ, జిల్లా మత్స్యశాఖ అధికారి, విశాఖ

ఓవరాల్ చాంపియన్ అనకాపల్లి

- అమలాపురంలో ముగిసిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు



ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన అనకాపల్లి క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణ, నిర్వాహకులు

అమలాపురం టౌన్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సభా వేదికపై జరుగుతున్న 10వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్, జూనియర్ మెన్, వుమెన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్-2023 పోటీలు ఆదివారంతో ముగిశాయి. శని, ఆదివారాల్లో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి మెన్ పవర్ లిఫ్టర్లు 150 మంది, వుమెన్ పవర్ లిఫ్టర్లు 70 మంది మొత్తం 220 మంది తలపడ్డారు. వారు పలు కేటగిరీల్లో బరువులు ఎత్తి తమ సత్తా చాటారు. ప్రతిభ కనబరిచి స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్, స్పోర్ట్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు సంబంధించి రెండో రోజు కార్యక్రమానికి ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, విశ్రాంత ఐపీఎస్ సుందర్‌కుమార్ దాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు పతకాలు అందించారు. బెంచ్ ప్రెస్, స్కాట్, డెడ్ లిఫ్ట్, మాస్టర్స్ కేటగిరీల్లో 47 కేజీల నుంచి 83 కేజీల బరువులు ఎత్తి సత్తా చాటారు. ఒక్కో పవర్ లిఫ్టర్ 90 కేజీల నుంచి 600 కేజీల వరకూ బరువులు ఎత్తి పతకాలు పట్టారు. పవర్ లిఫ్టింగ్‌లో 48, బెంచ్ ప్రెస్‌లో 24, డెడ్ లిఫ్ట్‌లో 24, మాస్టర్స్‌లో 24 ఇలా మొత్తం మూడు నాలుగు కేటగిరీలకు సంబంధించి 120 స్వర్ణ, రజత, కాంస్య పతకాలు విజేతలకు అందించారు. అనకాపల్లి క్రీడాకారులు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యెనుముల కృష్ణ పద్మరాజు, కార్యదర్శి వంటెద్దు వెంకన్నాయుడు, అమలాపురం హెల్త్ అండ్ ఫిట్ నెస్ జిమ్, స్పోర్ట్స్ క్లబ్ కోచ్ డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావు, ఏపీ పవర్ లిఫ్టింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కోటేశ్వరరావు, చాంపియన్ షిప్ డైరెక్టర్ మట్టపర్తి వి.సముద్రం ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని బహుమతులు అందజేశారు.

స్ట్రాంగ్ వుమెన్‌గా నిలిచాను



అమలాపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పలు కేటగిరీల్లో మొత్తం 485 కిలోల బరువులు ఎత్తాను. పోటీల్లో అత్యంత ప్రతిభ చాటినందుకు నన్ను స్ట్రాంగ్ వుమెన్‌గా ప్రకటించారు. ఇప్పటి వరకూ నేను 31 పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్నాను. బంగారు పతకాన్ని కూడా సాధించాను.

– దొండా కుసుమ, పవర్ లిఫ్టర్, అనకాపల్లి జిల్లా

కోనసీమ ప్రత్యేకతను చాటారు



ఇక్కడ రాష్ట్ర స్థాయి పోటీలకు వచ్చిన పవర్ లిఫ్టర్లకు కోనసీమ ప్రత్యేకతను చాటేలా వసతి, ఆహారం అందించి గౌరవంగా చూసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 220 మంది పవర్ లిఫ్టర్లను ఓ క్రీడాకారులుగా కాకుండా ఓ అతిథులుగా గౌరవించారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌కు మా క్రీడాకారుల తరఫున కృతజ్ఞతలు.

– కె.నరసింహరావు, పవర్ లిఫ్టర్, గుంటూరు జిల్లా

క్లుప్తంగా

నేటి నుంచి జైలులో నేషనల్ కాన్ఫరెన్స్

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ తెలిపారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 'స్టేక్ హోల్డర్స్ కోఆర్డినేషన్ అండ్ లీడర్‌షిప్ డెవెలప్‌మెంట్' అనే అంశంపై కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ డాక్టర్ ఇండ్ల శ్రీనివాస్‌తో పాటు తెలంగాణ, మేఘాలయ, కర్నాటక, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన జైళ్ల శాఖ అధికారులు కాన్ఫరెన్స్‌కు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

పంప్‌డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ స్థల పరిశీలన



ఇసుకకోరి ప్రాంతాన్ని సందర్శించిన డైరెక్టర్ సత్యనారాయణ, అధికారలుల

సీలేరు: ఏపీ జెన్‌కో సీలేరు విద్యుత్ కాంప్లెక్స్‌లో నిర్మించబోయే పంప్‌డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ప్రదేశాలను ఆదివారం జెన్‌కో హైడల్ డైరెక్టర్ సత్యనారాయణ పరిశీలించారు. తొమ్మిది యూనిట్లతో 1300 మెగావాట్ల ప్రాజెక్టుకు నిర్మించే పార్వతీనగరం, నీరు మళ్లించే ఇసుకకోరి, డీఆర్పీ క్యాంపు బూసుకొండ గ్రామాలను పరిశీలించారు. ప్రాజెక్ట్ మ్యాప్‌ను పరిశీలించిన ఆయన ఇంజనీర్లు, అధికారులకు సూచనలు చేశారు. వేసవిలో విద్యుత్ ఉత్పత్తి సరఫరాకు ఇబ్బంది లేకుండా మెరుగుపడేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట చీఫ్ ఇంజనీరు శ్రీధర్, బాలకృష్ణ, బాబురావు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సురేష్ ఉన్నారు.

17 నుంచి గడి బాపనమ్మ జాతర

రంపచోడవరం: గిరిజనుల ఇలవేల్పు సీతపల్లి గడి బాపనమ్మ అమ్మవారి జాతర ఈ నెల 17 నుంచి 21 వరకు జరుగుతుందని ఆలయ ఈవో గండిపూడి సత్యరమేష్ తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రారంభం రోజు ఉదయం 6 గంటల నుంచి అమ్మవారికి మహాకుంభం జరుగుతుందన్నారు. సీతపల్లి గ్రామ ప్రజలు అమ్మవారికి సారె సమర్పణ, ఉయ్యాల సేవా కార్యక్రమం, మహాచండీ హోమం, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. రెండో రోజు అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయి.

శ్రీనివాసుని ఆలయ నిర్మాణానికి అంకురార్పణ



ఆలయ నిర్మాణ స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్

- రూ.10 లక్షల చొప్పున ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, ప్రసాద్ విరాళాలు

మునగపాక: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం మునగపాక గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు అధ్యక్షతన స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో అన్ని రాజకీయ పార్టీలతోపాటు గ్రామ పెద్దలతో గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. వీరు తమవంతు సాయంగా రూ.10 లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. మరికొంత మంది దాతలతో కలిపి మొత్తంగా ఈ ఒక్క రోజే రూ.44 లక్షల మేర విరాళాలు సమకూరాయి. ఈ నెలాఖరులోగా ఆలయ నిర్మాణానికి అవసరమయ్యే చర్యలు తీసుకుంటానని, గ్రామస్తులు రూ.50 లక్షల డిపాజిట్ చెల్లిస్తే దేవదాయ శాఖ ద్వారా రూ.కోటి కేటాయిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. యలమంచిలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు రొంగలి జగన్నాథం, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్, పెద్దలు డాక్టర్ బద్దెం సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్నకు ఆర్జిత సేవలు



యజ్ఞోపవీతం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవలు విశేషంగా జరిగాయి. ఆదివారం ఉదయం 7 నుంచి 8గంటల వరకు స్వర్ణపుష్పార్చన ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అలంకరించి కల్యాణ మండపంలోని వేదికపై అధిష్టంపజేశారు. 108 స్వర్ణసంపెంగ పుష్పాలతో స్వామికి అష్టోత్తరశతనామావళి పూజ చేశారు. ఆలయ సూపరింటెండెంట్ నాయుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా నిత్యకల్యాణం

వరాహ లక్ష్మీనృసింహస్వామికి నిత్యకల్యాణం జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేసి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి అందజేత



ఎన్నికల విధులకు వెళ్తున్న ఉద్యోగల బస్సును ప్రారంభిస్తున్న డీఆర్వో వెంకటరమణ

అనకాపల్లిటౌన్ : నియోజకవర్గంలో సోమవారం జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అనకాపల్లి నియోజకవర్గంలో పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 8 పోలింగ్‌బూత్‌లు సిద్ధమయ్యాయి. పట్టణంలో 6 పోలింగ్ కేంద్రాలు, కశింకోట మండలంలో 2 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 7,434 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మండలంలో ఏఎంఏఎల్ హైస్కూల్ స్ట్రాంగ్‌రూం నుంచి ఆదివారం సాయంత్రం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు ఎన్నికల సామాగ్రిని డీఆర్వో పి.వెంకటరమణ అందజేశారు. జిల్లాలో 7 నియోజకవర్గాల్లో 49 పోలింగ్‌బూత్‌లకు ఉద్యోగులను చేర్చేందుకు బస్సును ఆయన ప్రారంభించారు. అడిషనల్ ఎస్పీ (పరిపాల) బి.వి జయభాస్కర్, ఆర్డీవో ఏజే చిన్నికృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హాల్‌టికెట్‌తో ఉచిత ప్రయాణం

- టెన్త్, ఇంటర్ పరీక్షలకు ప్రజా రవాణా శాఖ ఏర్పాట్లు
- జిల్లాలో 25 రూట్లలో 204 బస్సులు అందుబాటులోకి



అనకాపల్లి టౌన్ : జిల్లాలో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రజా రవాణా శాఖ(పీటీడీ) ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. ఇందుకు 25 రూట్లలో ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, ఏప్రిల్ 3 నుంచి 18 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 204 బస్సుల్ని విద్యార్థుల సౌకర్యార్థం అధికారులు అందుబాటులోకి తెచ్చారు. జిల్లాలో 12 గురుకుల పాఠశాలల విద్యార్థుల రాకపోకలకు ఇప్పటికే ప్రత్యేక బస్సుల్ని నడుపుతున్నారు. ఇవే కాకుండా మెట్రోఎక్స్‌ప్రెస్‌లను కూడా ఈ రూట్లలో తిప్పనున్నారు. ఈ బస్సులలో పరీక్షల సమయంలో విద్యార్థులు తమ హాల్‌టికెట్ చూపించి ఉచితంగా రాకపోకలు సాగించవచ్చు.

టెన్త్‌లో 23,375.. ఇంటర్లో 29,517

జిల్లాలో 111 కేంద్రాల్లో 23,375 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 22,125 మంది, ప్రైవేట్ విద్యార్థులు 1,250 మంది ఉన్నారు. వీరి సౌకర్యార్థం పీటీడీ ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తెస్తోంది. పరీక్షా కేంద్రానికి ఐదు నిమిషాల ముందే చేరుకునేలా ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 34 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. ప్రథమ సంవత్సరం రెగ్యులర్ 10,732, ఒకేషనల్ 2,549 కలిసి మొత్తం 13,281 మంది విద్యార్థులుండగా, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ 13,974, ఒకేషనల్ 2,262 కలిపి మొత్తం 16,236 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. కేవలం ఇంటర్ విద్యార్థుల్లో 29,517 మంది పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయి. ఉదయం పరీక్షలకు ఎలాంటి ఆలస్యం లేకుండా పీటీడీ బస్ సర్వీసుల్ని నడపనున్నారు. టెన్త్‌లో ఈ ఏడాది నుంచి ఒక్క నిముషం నిబంధన అమలుకానుండటంతో పీటీడీ సర్వసన్నద్ధమైంది.

ప్రశాంతంగా పరీక్షలు

జిల్లాలో 34 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నాం. 29,517 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. మంచినీరు, విద్యుత్, వైద్య సదుపాయాలకు అన్ని ఏర్పాట్లు చేశాం. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నాం.

– బి.సుజాత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

25 రూట్లలో ప్రత్యేక బస్సులు



పరీక్షల సమయంలో ఎలాంటి అసౌకర్యం లేకుండా 25 రూట్లలో విద్యార్థులకు అనుకూలంగా బస్ సర్వీస్‌లను అందించనున్నాం. విద్యార్థి చేయెత్తిన చోట బస్సు నిలిపి, హాల్‌టికెట్ ద్వారా ఉచిత ప్రయాణానికి అనుమతించాలని సిబ్బందికి సూచించాం. ఆర్డినరీ బస్సులతోపాటు, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లను కూడా కేటాయించాం.

–కె.పద్మావతి, జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి

24న కథ వెనుక కథ చిత్రం విడుదల



సమావేశంలో మాట్లాడుతున్న గొట్టిపాటి సాయి

డాబాగార్డెన్స్: దండమూడి బాక్స్ ఆఫీస్ పతాకంపై దండమూడి అవనీంద్రకుమార్ నూతనంగా నిర్మించిన 'కథ వెనుక కథ' చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఆదివారం విశాఖలో సందడి చేసింది. మీడియా సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ కథ వెనుక కథ చిత్రం ఆద్యంతం అందర్నీ ఆకట్టుకునే సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందించామన్నారు. ఇందులో రెండు పాటలు ఉంటాయని, ఒకటి గోవాలో, ఐటమ్ సాంగ్ హైదరాబాద్‌లో చిత్రీకరించామన్నారు. సెంటిమెంట్‌గా తనను ఈ స్థాయికి తీసుకు వచ్చింది వైజాగేనని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చిత్ర హీరో (ఓ పిట్ట కథ ఫేమ్) విశ్వంత్ మాట్లాడుతూ తన కెరీర్లో ఈ చిత్రం ఓ మైలురాయిలా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిన్నప్పుడు విశాఖలోనే చదువుకున్నానని చెప్పారు. చిత్ర దర్శకుడు కృష్ణచైతన్య, హీరోయిన్లు శ్రీజిత ఘోష్, శుభశ్రీ, ప్రముఖ కమెడియన్ మధునందన్ మాట్లాడుతూ తమను ఆదరించి, సినిమా విజయవంతం చేయాలని కోరారు.

విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం పెద్దపీట వేయాలి



మాట్లాడుతున్న పావులూరి హనుమంతరావు

- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు

అనకాపల్లి టౌన్: రాష్ట్రంలో 25 లక్షల మంది విశ్వబ్రాహ్మణులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి న్యాయం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు కోరారు. స్థానిక బృందావనం హోటల్లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కుమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పులు, స్వర్ణకారుల బీసీ జనాభాలో ఏడో పెద్ద సామాజిక వర్గంలోకి వస్తారని, వీరందరికీ ప్రభుత్వం పెద్దపీట వేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మంగళసూత్రాల తయారీ హక్కుదారులుగా విశ్వబ్రాహ్మణులకు, స్వర్ణకారులకు వీలు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగి, పరిశ్రమల డిపార్టుమెంట్‌కు అనుసంధానంగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో అగ్ని ప్రమాదం



ఎగసిపడుతున్న మంటలు (ఇన్‌సెట్) మంటలు అదుపుచేస్తున్న సిబ్బంది

- రూ.1.5 లక్షల ఆస్తి నష్టం

చోడవరం రూరల్ : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు లక్షా ఏభైవేల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో గ్రామంలోని గొల్లవిల్లి వారి కళ్లాలు వద్ద అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన కరణం సత్యనారాయణకు చెందిన పశువుల పాక, కోన నర్సింగరావుకు చెందిన వరికుప్పలు, గడ్డివాము దగ్ధమయ్యాయి. మంటలు ఎగసిపడేలోగా చుట్టుపక్కలవారు కళ్లాల వద్ద ఉన్న పశువులను సురక్షితంగా వేరే చోటికి తరలించడంతో పాడిపశువులకు ముప్పు తప్పింది. ప్రమాద సమాచారం అందుకున్న చోడవరం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ప్రమాద స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. చుట్టుపక్కల ఉన్న గడ్డివాములు, వరికుప్పలను అక్కడి నుంచి తొలగించి ప్రమాద నష్ట తీవ్రతను తగ్గించారు.

రోడ్డు ప్రమాదంలో స్టీల్‌ప్లాంట్ ఉద్యోగి దుర్మరణం



వైకుంఠరావు(ఫైల్)

కూర్మన్నపాలెం : స్టీల్‌ప్లాంట్ ప్రధాన మార్గంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉక్కు ఉద్యోగి, థ్రిఫ్ట్ సొసైటీ మాజీ డైరెక్టర్ వై.వైకుంఠరావు(52) మృతి చెందారు. ప్రమాదానికి సంబంధించి స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూర్మన్నపాలెం నుంచి కణితి మార్గంలో ఆదివారం ఉదయం వాకింగ్‌కు వెళ్తున్న వైకుంఠరావును అదే మార్గంలో వెనుక నుంచి వస్తున్న పాల సరఫరా వ్యాన్ బలంగా ఢీకొట్టింది. దీంతో వైకుంఠరావుకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ వైకుంఠరావు మృతి చెందారు. కూర్మన్నపాలెంలో నివసిస్తున్న వైకుంఠరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విరబూసిన చిరునవ్వులు

జీ-20 సదస్సు నేపథ్యంలో మహా విశాఖలో పచ్చదనం పరచుకుంటోంది. డివైడర్ల మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జీవీఎంసీ అధికారులు విస్తృతం చేశారు. జీచ్‌రోడ్డులో ఓ తల్లి పనిలోనే ఆనందం వెతుక్కుంటూ.. బిడ్డను లాలిస్తోంది.

ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ఘటాలు, సారె ఊరేగింపు

రావికమతం: మండలంలోని కొత్తకోటలో నూకాంబిక అమ్మవారి ఆలయ 9వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. 10,11,12 తేదీల్లో నిర్వహించిన వారికోత్సవంలో భాగంగా ఆఖరి రోజు ఆదివారం భారీ ఎత్తున ఘటాలు, సారె ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో వేలాదిగా మహిళలు, గ్రామస్తులు, యువకులు తరలివచ్చారు. రోడ్లు కిక్కిరిసిపోయాయి.భారీ అన్నసమారాధన జరిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా కొత్తకోట పోలీసులు చర్యలు తీసుకున్నారు.

క్లుప్తంగా

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా జేజిబాబు



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం

అనకాపల్లిటౌన్ : విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక కామాక్షమ్మ ఆలయంలో ఆదివారం సంఘ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సంఘ సభ్యులకు ఎటువంటి ఇబ్బందులున్నా తనకు తెలియజేయాలని కోరారు. అంతకుముందు నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. కమిటీ సభ్యులు నూతన పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కోటిపల్లి జేజిబాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ వెంకటసత్యనరసింహాచారిలచే సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు ప్రమాణస్వీకారం చేయించారు.

పోలిపల్లి అమ్మవారి పండగ ప్రారంభం

అనకాపల్లిటౌన్ : మండలంలో రేబాక గ్రామంలో శ్రీ పోలిపల్లి అమ్మవారి పండగ వేడుకలు ఆదివారం నుంచి మంగళవారం వరకూ నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మార్టురు సన్యాసమ్మ చెప్పారు. ఆదివారం తెల్లవారు జాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ పోలిపల్లి అమ్మవారి యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. సోమవారం రాత్రి 9 గంటలకు శ్రీ బాలభారతి నాట్యమండలి వారిచే 'మాయా బజార్' నాటకం, మంగళవారం రాత్రి 7 గంటలకు సాయియువసేన ఆధ్వర్యంలో 'డాన్స్ బేబి డాన్స్' కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ రంగనాథం

సబ్బవరం: బంగారమ్మతల్లి భక్త బృందం ఆధ్వర్యంలో జనరేషన్ యువ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సీఐ రంగనాథం ప్రారంభించారు. రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు యువత ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల అనారోగ్యం పాలవుతారనే అపోహలను ప్రతి ఒక్కరూ విడనాడాలన్నారు. మనం చేసే రక్తదానం వల్ల ప్రాణం కాపాడవచ్చని తెలియజేసారు. శిబిరంలో సుమారు 140 మంది యువతీ యువకులు పాల్గొనగా సుమారు 100 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి సినిమాలు

గ్రంథాలయం	రాజా
సీఎస్ఐ	సత్యనారాయణస్క్రీన్-1
సాచి	సత్యనారాయణస్క్రీన్-2
వినరోభాగ్యము విష్ణుకథ	షిర్డిసాయి
బలగం	పర్తిసాయి
వాల్తేరు వీరయ్య	వెంకటేశ్వర
పులి	శ్రీసత్య
జంతు ప్రపంచం	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్ : జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 22 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-2 యూనిట్లు, బీ పాజిటివ్-15 యూనిట్లు, ఓ పాజిటివ్-3 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య (9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్ : ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఆదివారం 258 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 201 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(9441108144)ని సంప్రదించవచ్చు.

కొత్త ఏడాదికి.. జగనన్న ఇళ్లు

- ఉగాదికి గృహప్రవేశాలు చేసేలా చర్యలు
- మండలంలో 880 ఇళ్ల నిర్మాణానికి లక్ష్యం
- ఇప్పటికే 73 శాతం నిర్మాణాలు పూర్తి



కశింకోటలోని వడ్డి వీధిలో అత్యధికంగా పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు



తేగాడలో నిర్మాణం పూర్తి చేసుకున్న జగనన్న ఇళ్లు

కశింకోట : మండలంలో వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలు లక్ష్యానికి చేరువవుతున్నాయి. ఉగాదికి పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని నిర్ణయించిన లక్ష్యం మేరకు ఇప్పటికే 73 శాతం ఇళ్ల నిర్మాణం పూర్తయింది. కశింకోట లే అవుట్‌లోనే అత్యధిక ఇళ్ల నిర్మాణం జరిగింది. మిగిలిన ఇళ్లు కూడా పూర్తి చేయడానికి లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏదేమైనా ఉగాది నాటికి శతశాతం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంగా యంత్రాంగం కృషి చేస్తోంది.

నిరంతర పర్యవేక్షణ

మండలంలో 16 సచివాలయాల పరిధిలో వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో 1705 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ ఏడాది ఉగాదికి 880 ఇళ్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పట్టానాశెట్టి లక్ష్య నిర్దేశం చేశారు. వీటిలో 73 శాతం మేర ఇళ్లు పూర్తి చేసినట్లు అధికారులు చెప్తున్నారు. ఇంకా మిగిలిన ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. వీటిని కూడా పూర్తి చేయడానికి అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. మండల ప్రత్యేక అధికారి రోజారాణి, ఎంపీడీవో కొంకి అప్పారావు, హౌసింగ్ ఏఈ వెలగా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. వారం వారం లే అవుట్లను సందర్శించి, లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రత్యక్షంగా వారితో మాట్లాడి, సమస్యలను తెలుసుకుంటున్నారు. తమ పరిధిలో వాటిని పరిష్కరిస్తూ, లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు.

లే అవుట్ల వారీగా ప్రగతి

- కశింకోటలోని 5 లే-అవుట్లలో 516 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో ఉగాదికి 357 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం. ఈ మేరకు ఇప్పటికి సుమారు 200 ఇళ్లు పూర్తి చేశారు. వీటిలో వడ్డి వీధిలోని మెగా లే అవుట్లో అత్యధికంగా 172 ఇళ్ల నిర్మాణ లక్ష్యానికి 105 వరకు ఇళ్లు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. మండలంలో ఇక్కడే ఎక్కువ ఇళ్ల నిర్మాణం జరుగుతోంది.
- చింతలపాలెం సచివాలయ పరిధిలోని గొబ్బూరులో 35 ఇళ్లకు 33 ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరుకుంది.
- తీడలో 83 ఇళ్ల లక్ష్యంలో 53 ఇళ్లు, బయ్యవరంలో 30 ఇళ్లకు 26, జి.భీమవరంలో 57 ఇళ్లకు 32 , నూతలగుంటపాలెంలో 52కు 40, జమాదులపాలెంలో 51కి 35, వెదురుపర్తిలో 11కి 8 ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి.
- కశింకోట తర్వాత తేగాడలో పెద్ద లే-అవుట్ వేశారు. ఇక్కడ ఐదు గ్రామాలకు కలిపి 177 ఇళ్లు మంజూరు చేశారు. ఉగాదికి వీటిలో 114 ఇళ్లు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ప్రస్తుతం 75 ఇళ్ల నిర్మాణం పూర్తయింది.
- కన్నూరుపాలెం, తాళ్లపాలెం, విసన్నపేట, ఉగ్గినపాలెం, అచ్చెర్ల తదితర ప్రాంతాల్లో కూడా ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. వీటిని పూర్తి చేయడానికి అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు.

నిర్మాణాలు పూర్తయిన ఇళ్లలో ఉగాదికి గృహప్రవేశాలు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు. ఈ మేరకు అధికారులు తాము ఉరుకులు పరుగులు తీస్తూ, లబ్ధిదారులను సన్నద్ధం చేస్తున్నారు.

ఉగాదికి గృహప్రవేశం



ఇన్నాళ్లూ అద్దె ఇళ్లల్లోనే బతుకును నెట్టుకొచ్చాం. జగన్‌బాబు దయవల్ల సొంతింటి యోగం దక్కింది. ఇల్లు కట్టుకోవడం పూర్తయింది. ప్రస్తుతం రంగులేస్తున్నాం. ఉగాదికి ఇంట్లో దిగేందుకు ముహూర్తాలు పెట్టుకున్నాం. మేమూ, మా పిల్లలు జీవితాంతం సీఎం జగన్ మేలును గుర్తుపెట్టుకుంటాం.

– శివరాత్రి విశ్వేశ్వరరావు, కశింకోట

ఎన్నేళ్ల కలో.. ఇన్నాళ్లకు!



మాకంటూ ఓ సొంతిల్లు కట్టుకోగలమా అనుకున్నాం. కడుపు కట్టుకునైనా ఏదో మూల ఓ గూడు ఏర్పాటు చేసుకుంటే చాలనుకున్నాం. జగనన్న పుణ్యమా అని మా కలసాకారమవుతోంది. ఇంటి శ్లాబ్ నిర్మాణం పూర్తయింది. ప్లాస్టింగ్ పనులు జరుగుతున్నాయి. సీఎం జగన్ పాలనలో చాలా ఆనందంగా ఉన్నాం.

– నందమూరి నీలిమ, కశింకోట

ఉగాదికి శతశాతం

మండలంలోని వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో రానున్న ఉగాదికి 880 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటికి 73 శాతం మేర గృహాల నిర్మాణం పూర్తయింది. మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి లక్ష్యానికి చేరుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం. తరచూ లేఅవుట్లను సందర్శించి లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నాం.

– వెలగా శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ

వైఎస్సార్‌సీపీతోనే సమన్యాయం



పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, నాయకులు

కశింకోట : కశింకోటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ ప్రధాన రహదారిలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం దక్కుతోందన్నారు. అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కుట్రల్ని, కుయుక్తుల్ని ఎదుర్కొని, ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కష్టాలను అధిగమించిన ధీశాలి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దివంగత మహానేత ఆశయ సాధనకు కోసం ఏర్పాటైన పార్టీ వైఎస్సార్ సీపీ అని పేర్కొన్నారు. పార్టీపై ఇంతటి అభిమానం చూపుతున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పార్టీలో ఉంటూ, జగన్ నాయకత్వంలో నడుస్తున్న ప్రతి ఒక్కరూ కాలర్ ఎగరేసుకునేలా జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇక ముందు కూడా పార్టీకి రాష్ట్రంలో తిరుగులేదని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి జయరజని, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రి పీటర్ వైజ్‌మెన్, ఆర్‌ఈసీఎస్ మాజీ డైరెక్టర్ పెంటకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం భద్రాదేవి భావనారాయణ కల్యాణం



భావనారాయణస్వామి కల్యాణ వేడుక



మంత్రి అమర్‌నాథ్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న సంఘ సభ్యులు

- స్వామివారిని దర్శించుకున్న మంత్రి అమర్‌నాథ్

అనకాపల్లిటౌన్ : స్థానిక వేల్పులవీధి కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ఖాళీస్థలంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భద్రాదేవి సమేత భావనారాయణస్వామి కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఇమంది విశ్వనాథ్, రమాదేవి, ఇమంది సురేష్, మానసాదేవి, బేతా కన్నారావు, రత్నం దంపతులచే బ్రహ్మర్షి ఆమంచి ఆంజనేయ గురుస్వామి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుకను జరిపారు. ఈ కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హాజరై భావనారాయణ సమేత భద్రాదేవిని దర్శించుకున్నారు.

సంఘ సభ్యులు మంత్రి అమర్‌నాథ్‌కు భావనారాయణ, భద్రాదేవి చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పంపాన సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు ఆవుజారి రామకృష్ణ, కార్యదర్శి కాకి ధర్మారావు, ఉపాధ్యక్షుడు వానపల్లి రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పాతనేరస్తులకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీసీపీ నాగన్న

సింహాచలం: పెందుర్తి క్రైం పోలీస్ స్టేషన్‌ను ఆదివారం నగర క్రైం డీసీపీ నాగన్న సందర్శించారు. పాత నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వారంతా ప్రస్తుతం ఎక్కడెక్కడ నివసిస్తు న్నారు.. ఏయే వృత్తులు చేస్తున్నారో అని ఆరా తీశారు. వారి వారి వ్యక్తిగత సమాచారం అడిగి తెలుసుకున్నారు. సక్రమ మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో క్రైం ఎస్ఐ సల్మాన్ బేగ్ పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌లో 435 మందికి కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని బ్రాండిక్స్ అపెరల్ సిటీలో ఆదివారం 102 ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 435 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 310 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. 97 మందికి మందులు అందజేశారు. 33 మందికి కాటరాక్ట్ సర్జరీ చేయించుకోవాలని సూచించారు. కంటి వైద్య శిబిరంలో 20 మంది చిన్నారులు కూడా ఉన్నారు. విశాఖపట్నం శంకరం కంటి ఫౌండేషన్ సహకారంలో నిర్వహించిన ఈ శిబిరంలో భాగంగా శిబిరానికి విచ్చేసిన వారికి బ్రాండిక్స్ యాజమాన్యం అల్పాహారం, భోజన సదుపాయం కల్పించారు. బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరైస్వామి, బ్రాండెక్స్ సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

విత్తన గుళికలతో సాగు లాభదాయకం

- ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ





ఎస్‌హెచ్‌జీ మహిళలు, రైతులకు విత్తన గుళికల తయారీపై శిక్షణ, (ఇన్‌సెట్) తయారు చేసిన విత్తన గుళికలు

కశింకోట : ప్రకృతి వ్యవసాయం సాగించే మెట్ట ప్రాంత రైతులు విత్తన గుళికలు తయారు చేసుకుని నాటుకుంటే లాభదాయకంగా ఉంటుందని స్వయం సహాయక సంఘం ఓటీ మజ్జి రత్నం అన్నారు. మండలంలోని జి.భీమవరంలో స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, రైతులకు ఆదివారం విత్తన గుళికల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తన గుళికలు నాటితే నీరు లేకపోయినా ఆరు నెలల వరకు పాడైపోయే పరిస్థితి ఉండదని, వర్షం పడిన తర్వాత మొలకలు బాగా వస్తాయని తెలిపారు. ఏ పంట విత్తనాలు నాటాలనుకుంటే వాటిని నిర్దేశిత ప్రక్రియ ద్వారా విత్తన గుళికలుగా తయారు చేసుకోవాలని సూచించారు. దీన్లో విత్తనాల ఖర్చు తప్ప ఇతర ఖర్చు ఉండవన్నారు. ఎకరం భూమికి సరిపడా విత్తనాలకు వాటి రకాన్ని బట్టి ఐదేసి కిలోల బంక మట్టి, పిడకల బూడిద, ఘన జీవామృతం పొడి, 2 లీటర్ల బీజామృతంతో కలిపి గుళికలుగా తయారు చేసుకోవాలన్నారు. వీటిని వర్షా కాలంలో మెట్ట భూముల్లో నాటుకోవాలన్నారు. విత్తనాలు అన్ని మొలకలు రావడంతోపాటు ఆరోగ్య వంతంగా ఎదిగి పంట దిగుబడి బాగా వస్తుందన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం పెరగడంతోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి సిద్ధంగా పండిన పంట ఉత్పత్తులు మనుషులు తింటే అనారోగ్య సమస్యలు కూడా తలెత్తవన్నారు. కార్యక్రమం ప్రకృతి వ్యవసాయం ఇన్‌చార్జి డి.రమణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ టోర్నీ

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో దీపాంజలి నగర్ సాధన క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను సంస్థ జీజీఎం సంజయ్ కుమార్ సిన్హా ఆదివారం ప్రారంభించారు. క్రికెట్ పోటీల్లో ఉద్యోగులను పాల్గొనేలా కృషి చేసిన క్రీడా మండలి ప్రతినిధులను కొనియాడారు. నెల రోజుల పాటు నిర్వహించే క్రికెట్ పోటీల్లో 15 జట్లు పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో సంస్థకు చెందిన సీజీఎం (యూఎస్ఎస్‌సీ) గోవిందరాజన్, ఓ అండ్ ఎం జీఎం బి.పి.పాత్రో, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సింహాద్రి జీజీఎం సిన్హా

14న పరదేశమ్మతల్లి పండగ



అమ్మవారి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బొడ్డేడ ప్రసాద్

మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాకలో ఈ నెల 14న జరిగే పరదేశమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించాలని ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. మునగపాక పార్టీ కార్యాలయంలో పండుగకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఏటా మార్చి మాసంలో వచ్చే పండుగను ఈ ఏడాది కూడా గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించేలా ఉండేలా చూడాలన్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, మళ్ల సంజీవరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ ఏర్పాట్ల పరిశీలన



కశింకోటలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌డీవో మంజులావాణి



ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పంచాయతీ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

కశింకోట : స్థానిక బాలికల పాఠశాలలో సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 189, 190 పోలింగ్ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. మండలంలో 1458 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లున్నారు. వారంతా ఇక్కడకు వచ్చి ఓట్లు వేయనున్నారు. దీని దృష్ట్యా ఎంపీడీవో కొంకి అప్పారావు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.రమేష్, సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

డీఎల్‌డీవో పరిశీలన

ఆదివారం రాత్రి డీఎల్‌డీవో మంజులారాణి ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రమైన బాలికల పాఠశాలను సందర్శించారు. ఏర్పాట్లతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై పరిశీలన జరిపారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ నిర్వహణకు సామాగ్రితో చేరుకున్నారు. సామాగ్రిని పరిశీలించి అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక పంచాయతీ వద్ద కూడా ముందు జాగ్రత్తగా పోలీస్ సిబ్బందిని నియమించారు.

మండలి ఎన్నికలకు సర్వం సిద్ధం

- నియోజకవర్గంలో 9 కేంద్రాల్లో పోలింగ్ నేడు
- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



కశింకోటలో ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు సన్నద్ధం అవుతున్న పోలీసులు

అనకాపల్లి రూరల్ : శాసన మండలి ఎన్నికల నిర్వహణకు అనకాపల్లి నియోజకవర్గంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అనకాపల్లి ఏఎంఏఎల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. పంపిణీ కేంద్రం నుంచి బ్యాలెట్ పత్రాలు, ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పెట్టెలతో ఎన్నికల విధులు నిర్వర్తించే పీవో, ఏపీవో, సిబ్బంది తమ తమ పోలింగ్ కేంద్రాలకు పోలీసు భద్రత మధ్య ప్రత్యేక వాహనాలపై తరలివెళ్లారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఈ ఏర్పాట్లను డీఆర్వో వెంకట రమణ, ఆర్డీవో చిన్నికృష్ణ, తహసీల్దార్ గంగాధరరావులు పర్యవేక్షించారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, బారికేడ్ల ఏర్పాట్లు నగర పాలక సంస్థ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల చేపట్టారు.

పటిష్ట బందోబస్తు

ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్టీలన్నీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు మూడంచెల బందోబస్తును ఏర్పాటు చేశారు. కేవలం ఓటు వేసే పట్టభద్రులు తప్ప మరెవ్వరికీ పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతిలేదని అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు. ప్రతీ కేంద్రం వద్ద ఒక ఎస్సై ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఏఎస్సై నాయకత్వంలో ఎంసీసీ బృందాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా పర్యవేక్షించనున్నాయి. కేంద్రాల వద్ద సీఐలు, డీఎస్పీలు ఎప్పటికప్పుడు మొత్తం బందోబస్తును పర్యవేక్షిస్తారు.



పట్టణంలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం

నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలు

పోలింగ్ కేంద్రం	బూత్ నంబర్లు	ఓటర్లు
గాంధీనగరం జీవీఎంసీ హైస్కూల్ రూమ్ నెం.1	191	1132
గాంధీ నగరం జీవీఎంసీ హైస్కూల్ రూమ్ నెం.2	192	860
ఉడ్ పేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల, దక్షిణం వైపు భవనం	193	938
గాంధీ నగరం జీవీఎంసీ హైస్కూల్(మెయిన్) రూమ్ నెం.9	194	1393
గవరపాలెం జీవీఎంసీ హైస్కూల్, మెటర్నిటీ ఆస్పత్రి ఏరియా	195	1000
గవరపాలెం జీవీఎంసీ హైస్కూల్, మెటర్నిటీ ఆస్పత్రి ఏరియా	195ఏ	653
మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్	196	1239
కశింకోట ఎంపీపీ స్కూల్ రూమ్ నెం.2	189	788
కశింకోట ఎంపీపీ స్కూల్ ఉత్తరం వైపు	190	670

ఘనంగా ముగిసిన ఉరుసు ఉత్సవం



ఖవ్వాలి కచేరీ చేస్తున్న కళాకారులు

కశింకోట : మండలంలోని బయ్యవరంలో హజరత్ అన్సర్ మద్నీ ఔలియా దర్గా ఉరుసు షరీఫ్(చందనోత్సవం) ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా శనివారం రాత్రి చెన్నై, నాగపూర్‌లకు చెందిన బృందాలతో 'ఖవ్వాలి' ఉర్దూ భక్తి పాటల పోటీ రసవత్తరంగా జరిగింది. ఈ పోటీలు విశేషంగా అలరించాయి. ముస్లింలతోపాటు స్థానిక హిందువులు ఆసక్తిగా తిలకించారు.